# విద్యార్థి చదువుకు దాతల ఆర్థిక సహాయం



**దెందులూరు ఆగస్టు 1 నవభూమి :** దెందులూరు మండలం, శ్రీమతి గారపాటి హైమావతి దేవి ఉన్నత పాఠశాలప్లస్,కాలేజీ విద్యార్థికి ఆర్థిక సహాయం. గత సంవత్సరం ఇదే హై స్కూల్ కాలేజీలో ద్వితీయ సంవత్సరంలో గ్రూపులో 775 మార్కులు, సాధించిన తిరుమల శెట్టి సౌమ్య, ఆర్థిక పరిస్థితుల కారణంగా,దెందులూరు గ్రామంలో వారి మామ్మ, తాత గారి ఇంటి వద్ద ఇంటి వద్ద ఉండి చదువుకుని ప్రస్తుతం ఏలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుచున్నది,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వడ్ల పట్ల విజయకుమార్ చేతుల మీదగా పాఠశాల, కాలేజీలో పీజీటీ ఇంగ్లీష్ ఉపాధ్యాయులు శ్రీ పురిటిపాటి పల్లా రెడ్డి సౌమ్య డిగ్రీ చదువుకుంటానికి అవసరాల నిమిత్తంగా,5000 రూపాయల చెక్కును, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వడ్ల పట్ల విజయకుమార్ చేతులమీదుగా సౌమ్యకు అందించారు, అలాగే ఇదే పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయులుగా పనిచేయుచున్నటువంటి ఎన్ భాస్కర్ ప్రసాద్, సౌమ్య చదువుల నిమిత్తంగా రూ 2000/ నగదును ఆర్థిక సహాయంగా ప్రధానోపాధ్యాయులు వారి చేతుల మీదుగా సౌమ్యకు అందించారు, భవిష్యత్తులో సౌమ్య పై చదువుల నిమిత్తం ఎటువంటి అవసరాలు ఆర్థిక పరిస్థితులు వచ్చిన తమ దృష్టికి తీసుకువస్తే తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని, ఆర్థిక సహాయ సహకారాలు అందించే వారికి తెలియజేసి సౌమ్య ఉన్నత చదువులకు కృషి చేస్తామని ఆర్థిక సహాయం చేసినటువంటి ఉపాధ్యాయులు తెలియజేశారు ఆర్థిక సహాయం చేసినటువంటి పులిటిపాటి పల్లా రెడ్డి ఎన్ భాస్కర్ ప్రసాద్ తెలియజేసినారు, బాగా చదువుకునేటువంటి విద్యార్థికి ఆర్థిక సహాయం చేసినటువంటి ఉపాధ్యాయులని, పాఠశాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు వడ్లపట్ల విజయకుమార్ గారు. పాఠశాల స్టాఫ్ సెక్రెటరీ, బి. సుధీర్ ,మిగిలిన ఉపాధ్యాయులు, కాలేజీ విద్యార్థులకు బోధించే ఉపాధ్యాయులు, అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయ వెంకటేష్ విద్యార్థులు పాల్గొన్నారు..

## తెల్లవారుజామున 6 గంటలకు ఇంటికి వెళ్లి పింఛన్ పంపిణీ



**దెందులూరు ఆగస్టు ఒకటి నవభూమి :** తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీలన్నిటిని తప్పనిసరిగా నేరవేర్చి తీరుతుందని దెందులూరు మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, దెందులూరు సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు గారపాటి కొండయ్య చౌదరి, గ్రామ సర్పంచ్ తోట ఏసమ్మ, తెలుగు యువత దెందులూరు అధ్యక్షులు బూర్ల బాలకృష్ణ యాదవ్, మైనార్టీ సెల్ నాయకులు షేక్ జహీర్ అహ్మద్ అన్నారు. శుక్రవారం దెందులూరు గ్రామంలో ప్రభుత్వ అందిస్తున్న పింఛన్లను అధికారులతో కలిసి తెల్లవారుజామున 6 గంటలకు ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పింఛన్ డబ్బులను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఇప్పిలి వెంకటేశ్వరరావు, సంపంగి వేణుగోపాల తిలక్, గ్రామ టిడిపి అధ్యక్షులు భాస్కరరావు, పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి గారపాటి కొండయ్య చౌదరి తెలుగు యువత అధ్యక్షుడు బాలకృష్ణ యాదవ్ తదితరులు కలిసి ఇంటింటికి తిరిగి పింఛన్లు అందజేశారు

## గోపన్నపాలెంలో ఇంటికి వెళ్లి పింఛన్ పంపిణీ

### పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మండల టిడిపి అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్



**దెందులూరు ఆగస్టు 1 నవభూమి :** సచివాలయ వాలంటరీ వ్యవస్థ లేకపోయినా ఉన్న అధికారులతోనే ఒక్కరోజులో పింఛన్దారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందిస్తున్న ఘనత తమ తెలుగుదేశం పార్టీ దేనని దెందులూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు అన్నారు. గోపన్నపాలెం గ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతా సుబ్బారావు, తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మారగాని సత్యనారాయణ, తెలియజేసిన పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు కేబుల్ శీను, సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు చమ్మలమూడి రాము, తెలుగు యువత నాయకుడు బొర్రా చందు , బజారు గణేష్ అధికారులతో కలిసి గోపన్నపాలెం గ్రామంలో ప్రభుత్వ అందిస్తున్న పింఛన్లను అధికారులతో కలిసి తెల్లవారుజామున 6 గంటలకు ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పింఛన్ డబ్బులను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మండల టిడిపి అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి ఇంటింటికి తిరిగి పింఛన్లు అందజేశారు. కూటమి నాయకులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఉన్నారు

## గాలాయగూడెంలో పింఛన్లను పంపిణీ చేసిన టిడిపి జనసేన భాజపా కూటమి నాయకులు



**దెందులూరు ఆగస్టు 1 నవభూమి:** మండలంలోని గాలాయగూడెం గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల పింఛన్లను ఉదయం ఇళ్లకు వెళ్లి మరి పింఛన్లు అందించామని గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పూజారి శ్రీనివాసరావు, గాలగూయడెం, భాజపా సీనియర్ నాయకులు మందూరి బుజ్జి గోపాల్, టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ ఏనుగు రామకృష్ణ , సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు పూజారి వెంకటరత్నం నాయుడు అన్నారు. శుక్రవారం గాలయగూడెం గ్రామపంచాయతీ పరిధిలో తెలుగు యువత అధ్యక్షులు దొరేపల్లి రమేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మద్దాల దయానందరాజు, నాయి బ్రాహ్మణ సాధికార దెందులూరు నియోజకవర్గ అధ్యక్షులు కొప్పాక వెంకటేశ్వరరావు కొండ, పూజారి రాజశేఖర్, జనసేన నాయకులు పెద్ది శేటి నాని, వీరంకి రామకృష్ణ, పూజారి దుర్గారావు, పూజారి ఠాగూర్, పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి గాలాయగూడెం పంచాయతీ పరిధిలో పింఛన్లను అధికారులతో కలిసి లబ్ధిదారులకు ఇళ్లకు వెళ్లి మరి పింఛన్లను అందజేశారు

## పోలేరమ్మ అమ్మవారికి శ్రావణ శుక్రవారం పూజలు



**ఆత్మకూరు నవభూమి ఆగస్టు 1:** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో ప్రియదర్శిని నగర్లో వెలసి ఉన్న శ్రీ శ్రీ పోలేరమ్మ అమ్మవారి కి శ్రావణ శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఆలయ పూజారి భక్తిశ్రద్ధలతో అమ్మవారికి అలంకరణ చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు . శ్రావణ శుక్రవారం కావడంతో మహిళా భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారికి పూజలు చేసి తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

## పేదరిక నిర్మూలనే లక్ష్యంగా

# ప్రభుత్వ పథకాల అమలు:కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం.ఆగస్టు 1(నవభూమి ప్రతినిధి)** పేదలకు ఎన్టీఆర్ భరోసా ప్రత్యేక ప్రణాళికతో పీ4 వంటి వినూత్న విధానాల ద్వారా పలు కార్యక్రమాలు పేదరిక నిర్మూలనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తు న్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక పురపాల క సంఘ పరిధిలోని జను పల్లి లో 30వ వార్డు ఒకటవ సచివాలయం పరిధిలో ఎన్టీఆర్ భరోసా ద్వారా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీలో భాగంగా అధికారులతో కలిసి నూతనంగా మంజూరు కాబడిన ఒక లబ్ధిదార మహిళలకు వితంతు పింఛను ఒక వికలాంగ పింఛన్, ఒక వయోవృద్ధుల పింఛన్లు ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వార్డు సచివాలయ కార్యదర్శులు, ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా ఇంటిం టికి వెళ్లి సామాజిక భద్రత పెన్షన్లు అందిస్తున్న ప్రక్రి యను పరిశీలించారు. కేటగిరీల వారీగా లబ్ధిదారు లకు పెన్షన్ మొత్తం సరైన ప్రక్రియలో అందుతుందా లేదా అనే విషయాన్ని ఆయన అడిగి తెలుసుకున్నారు. ఎక్కడా ఎలాంటి అవకత వకలకు ఆస్కారం లేకుండా అత్యంత పారదర్శకంగా జవాబు దారీతనంతో ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగు ణంగా పెన్షన్ల మొత్తాన్ని లబ్ధిదారుల ఇళ్ల వద్దే అందిస్తున్నట్లు తెలి పారు. ప్రతి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమంలో ప్రజల సంతృప్తి స్థాయి మెరుగుపడేలా ప్రభుత్వ సేవలందించేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు.పెన్షన్ల పంపిణీపై నిరంతర పర్యవేక్షణ క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయం తో పనిచేసి ఇళ్ల వద్ద పెన్షన్ల పంపిణీ సజావుగా సాగేలా చూస్తున్నారన్నారు . లబ్ధి దారులతో మాట్లాడి పెన్షన్లు అందుకోవడంలో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు ముఖ్యంగా అంగవైకల్యులు, వృద్ధులు, నిరుపేదలు సహా అనేక వర్గాలకు న్యాయం జరుగు తోందన్నారు. అదేవిధంగా పింఛన్లు త్వరగా లబ్ధిదారు లకు వస్తుండటంతో వారు సంతోషం వ్యక్తం చేస్తున్నా రన్నారు. పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో. స్థానిక పురపాలక సంఘ కమిషనర్ నిర్మల్ కుమార్ మాట్లాడుతూ ఇప్పటికే సచివాలయ సిబ్బంది పింఛన్లు పంపిణీ చేయ డంలో మొత్తం సమయం, కృషిని పెంచారన్నారు.. సిబ్బంది, వేగంగా, సజావుగా ఈ పంపిణీ చేసేందుకు జాగ్రత్తగా పనిచేస్తున్నా రన్నారు ఈ పింఛను పంపిణీ కార్యక్ర మం ద్వారా అర్హులైన ప్రతి వ్యక్తికి ప్రభుత్వ భరోసా అందు తుందన్నారు లబ్ధిదారుల ఇంటికి నేరుగా వచ్చి పింఛను అందించడం ఎంతో లబ్ధిదారులందరూ సంతోషంగా ఉందని చెబుతున్నారన్నారు. దీనివల్ల వయోవృద్ధులకు పెద్దగా కష్టపడాల్సిన అవసరం లేదని పింఛను లబ్ధిదారులు తెలిపారు. ఈ నిర్ణయం ద్వారా ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వా నిది ఒక కీలకమైన అడుగు అని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు అని లబ్ధిదారుల ఇళ్లను జియో ట్యాగింగ్ చేసి పింఛన్ల పంపిణీ కార్య క్రమాన్ని అధికారులు పరిశీ స్తున్నారన్నారు.ఇళ్ల వద్దే పెన్షన్లు ఇస్తున్నారా లేదా అనే విషయాన్ని జియో ట్యాగింగ్ ద్వారా తెలుసు కుంటున్నారు. ప్రతి ఒక్కరికి ఇంటి వద్దనే పింఛన్లు ఇవ్వా లనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం జియో ట్యాగింగ్ విధానాన్ని తీసుకొచ్చింద న్నారు. . ఈ కార్యక్రమంలో డి ఆర్డిఏ పిడి సాయినాథ్ జైచంద్ర గాంధీ, వార్డ్ కౌన్సిలర్ ఎన్నాబత్తుల పద్మ, పురపాలక సంఘ డి ఈ సత్యనారాయణ వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

# ఆలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక కృషి

- ◆ కార్యక్రమానికి హాజరైన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి
- ◆ ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి ఆనం
- ◆ వైభవంగా కోదండరామస్వామి ఆలయ మహాకుంభాభిషేకం, విగ్రహాల ప్రతిష్ఠ









**ఆత్మకూరు నవభూమి జూలై 31:**రాష్ట్రంలో ఆలయాల నిర్మాణం పునః ప్రారంభం జీర్ణోద్ధరణ లాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. ఏ ఎస్ పేట మండలం పెద్దవిపురం పంచాయతీ పరిధిలోని చిన్న అబ్బిపురం గ్రామంలో. శ్రీ సీ తా రా మ ం జ నే య ం స్వా మి ఆలయ కుంభాభిషేకం, విగ్రహప్రతిష్టలో మంత్రి పాల్గొన్నారు. కన్నుల పండుగగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొనడం మహద్భాగ్యం, అదృష్టంగా భావిస్తున్నా అన్నారు. గ్రామంలో నూతన ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నూతలపాటి సుబ్బయ్య శాస్త్రి ప్రధాన పూజారి ఆధ్వర్యంలో వారి శిష్య బృందం ఆలయం వద్ద మూడు రోజులపాటు తిరిగిన దీక్ష తో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ సీతారామ లక్ష్మణ హనుమత్ సమేత కోదండరావస్వామి వారి విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. ప్రతిష్ట ప్రతిష్ట అనంతరం మహా కుంభాభిషేకం నిర్వహించారు. సర్పంచ్ మాధవరెడ్డి పర్యవేక్షణలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు తాళ్లూరు గిరినాయుడు కాటంరెడ్డి రవీంద్రారెడ్డి పలువురు మండల నాయకులు పాల్గొన్నారు.డ్రోన్ ప్రారంభించిన మంత్రి రైతులకు వ్యవసాయం సులభతరం చేసి, వ్యవసాయఖర్చులు తగ్గించాలనే లక్ష్యంతో పెద్దఎత్తున సబ్సిడీపై డ్రోన్ స్ప్రేయర్లను అందిస్తున్నా మని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వీరాస్వామి రైతు గ్రూపుకు ప్రభుత్వం సబ్సిడీపై అందజేసిన డ్రోన్ ను ప్రారంభించారు.ఆత్మకూరు నియోజకవర్గంలో 10 వ్యవసాయ గ్రూపులకు డ్రోన్‌స్ప్రేయర్లు మంజూరయ్యాయనీ తెలిపారు.6 గ్రూపులకు పంపిణీ చేయడం జరిగిందని ఇంకా 4 గ్రూపులకు అవకాశం ఉందన్నారు.కేవలం 2 లక్షలు రైతులు చెల్లిస్తే, 8 లక్షల సబ్సిడీతో ప్రభుత్వం 10లక్షల విలువైన డ్రోన్ స్ప్రేయర్లను అందిస్తుందన్నారు.రైతులందరూ ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ మంత్రి ఆనం తెలిపారు.ఆగస్టు 1వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా నూతనంగా వితంతు పింఛన్లు ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు.ఆత్మకూరు నియోజకవర్గంలో 5వేల మంది వితంతువులకు కొత్తగా పింఛన్లు ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ డీఏవో సత్యవాణి, డిడిఓ శివనారాయణ ,ఏ డిఏ శైలజ,, మండల వ్యవసాయ అధికారి సురేష్, ఏఈఓ మునెమ్మ, రైతులు మండల నాయకులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు

# అందించాలి:కలెక్టర్ మహేష్ కుమార్

**అమలాపురం. ఆగస్టు 1. నవభూమి:** అనారోగ్యాల బారిన పడిన రోగులకు, నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ చికిత్సలను అందించడంలో వైద్యులు కీలక పాత్ర పోషించాలని. జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వైద్యులకు సూచించారు. శుక్రవారం స్థానిక ఈ డబ్ల్యూ ఎస్ కాలనీ నందు అర్బన్ ప్రైమరీ ఆరోగ్య కేంద్రా న్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయ న.ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది అయిన వైద్యులు, నర్సులు, ఆరోగ్య కార్మికులు, ల్యాబ్ టెక్నీషియన్లు ఎంతమంది పనిచేస్తున్నది ఆరా తీసి హెల్త్ రికార్డులను పరిశీలించి వైద్య సేవలు అందిస్తున్న సరళిని గుర్తించారు. పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ అందించే ముఖ్యమైన విభాగం అర్బన్ ప్రైమరీ హెల్త్ కేంద్రం ద్వారా, నాణ్యమైన ఆరోగ్య సేవ లను అందిం చేందుకు చర్యలు తీసు కోవాలని సీజనల్ వ్యాధులు. జలుబు జ్వరం సాధార ణ వ్యాధు లకు మెరుగైన చికిత్సలు అందించాలని ఆదేశించారు . చిన్నారులకు ఇమ్యునైజేషన్ కార్యక్ర మాలు గర్భిణీలకు ప్రసూతి వైద్య సేవలు నిర్దిష్ట కాలవ్యవ ధులలో నిర్వ హిస్తూ ఆరోగ్య సంరక్షణ సేవలను మెరుగుపరచాలన్నారు. ఔషధాల సరఫరా రికార్డు లను స్టాక్ ఇండెంట్ల వివరాలను డ్రగ్ స్టోర్స్ లో రికార్డులు మరియు ఆన్లైన్ విధానంలో పరిశీలించారు. ఉచితంగా అవసరమైన ప్రాథమిక మందులను పంపిణీ చేస్తూ రోగాలు కట్టడికి చిత్తశు ద్ధితో పనిచేయాలన్నారు. అత్యవసర మందుల నిల్వలను ఆయన పరిశీలించారు. మెడి కల్ ల్యాబ్ను ఆయన పరిశీలించి సాధారణ వ్యాధి నిర్ధారణ రక్త పరీక్షలు, మూత్ర పరీక్షలు, మల పరీక్షలు వంటి ప్రాథమిక వ్యాధి నిర్ధారణ పరీక్షలను తప్పని సరిగా చేపడుతూ వ్యాధులను గుర్తించి వెంటనే చికిత్సలు ప్రారంభించాలన్నారు.ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు తరచుగా చేపట్టి మలేరియా, డెంగ్యూ, తలసే మియా వంటి వ్యాధులపై అవగాహన కల్పించాలన్నారు.శుభ్రత, పోషకాహారం మాతృ శిశు సంరక్షణ అంటూ వ్యాధులు బిపి షుగరు వంటి దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణ,, తల్లి-శిశు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. మెరుగైన వైద్య సేవలు అవసరమైతే జిల్లా స్థాయి పెద్ద ఆసుపత్రులకు రిఫర్ చేసి . ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకోవాల న్నారు. ఆరోగ్య పరిరక్షణ వ్యవస్థకు బేస్ లెవెల్ ఆధారం కావడంతోపాటు, అనేక ఆరోగ్య కార్యక్రమాల అమలుకు కేంద్ర బిందువుగా పనిచేయాలన్నారు. అనంతరం ప్రాంగణంలో నూత నంగా నిర్వహిస్తున్న భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు భవన నిర్మాణ పనులను ఆగస్టు 15లోగా పూర్తి చేయాలని పురపాలక సంఘ డివిజనల్ ఇంజనీర్ సత్యనా రాయణ ను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్ లో భాగంగా ప్రజాసంతృప్తి స్థాయిలను ఐవిఆర్ఎస్ ద్వారా సేకరిస్తుందని దానిలో ఆసుపత్రి వైద్య సేవలు ఒక భాగం అని రోగులకు సంతృప్తి కరస్థాయిలో వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందనిఆ విధంగా పని చీరలు మెరుగుపరుచుకుని ప్రజా సంతృప్తి కొలమానంగా వ్యవహరించాలని వైద్యులకు సూచించారు ఈ కార్యక్ర మంలో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ఎం ఎం మణిదీప్. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం దుర్గారావు దొర, మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్. తాసిల్దార్ అశోక్ ప్రసాద్. తదితరులు పాల్గొన్నారు.





## ఆసియా స్కేటింగ్ ఛాంపియన్ షిప్‌లో అంతర్జాతీయ స్కేటర్ జెస్సిరాజ్



**దెందులూరు ఆగస్టు 1 నవభూమి :** ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ గ్రహీత, అంతర్జాతీయ స్కేటింగ్ క్రీడాకారిని జెస్సిరాజ్ మాత్రపు మరో అంతర్జాతీయ పథకంతో మెరిసింది. దక్షిణ కొరియాలో 24 తేదీన ప్రారంభమైన పోటీల్లో చైనా, తైవాన్ కొరియా, ఇరాన్, భారతదేశం దేశాల చెందిన క్రీడాకారులు 20వ ఆసియా రోలర్ స్కేటింగ్ పోటీల్లో పాల్గొనగా సోలో డాన్స్ సబ్ జూనియర్ విభాగం పోటీల్లో అద్భుతమైన తన సత్తాను మాత్రపు జసిరాజ్ చాటి సిల్వర్ మెడలో సాధించి సత్తా చాటింది. ఆంధ్రప్రదేశ్ ఏలూరు జిల్లా దెందులూరు మండలం జోగన్న పాలెం గ్రామానికి చెందిన చిన్నారి జెస్సిరాజ్ తన అద్భుతమైన క్రీడా నైపుణ్యంతో ఇప్పటివరకు 50 కి పైగా రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ పథకాలను కైవసం చేసుకుని దేశ క్రీడా ఖ్యాతిని ప్రపంచానికి చాటింది. మరో అంతర్జాతీయ పథకాన్ని సాధించిన జెస్సీ రాజ్ ను, ఆమెను ఉన్నతంగా తీర్చి దిద్దిన కోచ్ సింహాద్రిని శు క్రవారం హైదరాబాదులోని ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ లో సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అంతర్జాతీయ స్థాయిలో సిల్వర్ మెడల్ సాధించిన జోగన్నపాలెం గ్రామానికి చెందిన స్కేటర్ క్రీడాకారిని మాత్రపు జెస్సి రాజ్ ను అభినందించారు. మరింత అభివృద్ధి చెందాలని కోరారు

## పెదవేగి లోని హిందూ దేవాలయాల్లో భక్తులు పూజలు



**దెందులూరు ఆగస్టు ఒకటి నవభూమి :** శ్రావణమాసం రెండవ శు క్రవారం పరిష్కరించుకుని పెదవేగి మండలంలోని ఆలయాలు భక్తులతో కిటకిట లాడాయి. మండల కేంద్రమైన పెదవేగిలోని శ్రీ పార్వతీ సమేత పరమేశ్వర స్వామి ఆలయంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్య శర్మ మాట్లాడుతూ ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం మహిళల చేత వరలక్ష్మీ వ్రతం పూజలను నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కే శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ కే శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ తాత శ్రీరామమూర్తి,కమిటీ సభ్యులు, గ్రామానికి చెందిన మహిళలతోపాటు ఇతర గ్రామాల నుండి కూడా మహిళలు అధిక సంఖ్యలో ఈ పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## మురికి కాలువలో మిగిలిన వ్యర్థ పదార్థాలు వేయవద్దు

**దెందులూరు ఆగస్టు ఒకటి నవభూమి :** ప్రజలు మురికి కాలవల్లో చెత్త మరియు అన్నం వేయకుండా పరిసరాల పరిశుభ్రత పాటించాలని తద్వారా అంటువ్యాధులను నివారించుకోవచ్చని ఏలూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ %ూ. జీ%.అమృతం సూచించారు స్థానిక ఏలూరు గజ్జల వారి చెరువు పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న తోటకూర దొడ్లు1,2,3 సచివాలయం పరిధిలో జరుగుతున్న ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని ఆ కిస్మిక తనిఖీ చేసి ప్రజలతో మాట్లాడుతూ అపరిశుభ్ర పరిసరాల వల్ల దోమలు, ఈగలు వృద్ధి చెంది తద్వారా డెంగు,మలేరియా, చికెన్ గునియా, టైఫాయిడ్, కామెర్లు, నీళ్ల విరోచనాలు మొదలు అంటూ వ్యాధులు సంభవించే అవకాశం ఉందని పరిసరాల పరిశుభ్రత ప్రజల సామాజిక బాధ్యతగా భావించాలని సూచించారు అనంతరం ఇంటింటికి వెళ్లి నీటి నిల్వ ప్రాంతాలను పరిశీలించి ప్రజలకు కరపత్రాలు ద్వారా అవగాహన కల్పించారు సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేస్తూ ప్రజలు మురికి కాలువల్లో చెత్త, అన్నం, కూరగాయలు మొదలకు వ్యర్థాలు వేయకుండా అవగాహన కల్పించాలని శానిటేషన్ సిబ్బంది ఎప్పటికప్పుడు మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరిచి చెత్తను వెంటనే తొలగించాలని , పైప్ లీకేజీ పరిశీలించి శానిటేషన్ సెక్రెటరీ కి సమాచారం ఇవ్వాలని సూచించారు అలాగే ఏఎన్ఎం నిర్వహిస్తున్న ఫ్రైడే డ్రై డే యాప్, వెక్టర్ కంట్రోల్ అండ్ హైజిన్ యాప్ పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు, సిబ్బంది అందరూ ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకతను వివరించి, మార్పు తీసుకురావాలని ఆదేశించారు అనంతరం కరపత్రాలు పంచుతూ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో %ఖూ౦జ% గజ్జల వారి చెరువు వైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ అసిస్టెంట్ మలేరియా అధికారి జే. గోవిందరావు %ణవీనూ జజ% బి. బసవరాజు, మలేరియా హెల్త్ అసిస్టెంట్ మేక శ్రీనివాసరావు, మేల్ హెల్త్ అసిస్టెంట్స్, ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు







## పేద కుటుంబాల్లో పుట్టి పోలీస్ ఉద్యోగాలు సాధించి!!

**కోసిగి.ఆగస్టు1 (నవభూమి)** దేశంలోనే అక్షరాస్యత లో ఎంతో వెనుకబడిన ప్రాంతమైన కోసిగి మండలం నుండి 13 మంది యువకులు పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపిక కావడం కోసిగి చరిత్రలోనే ఇది మొదటిసారి అని, ఇది కోసిగి మండ లానికే ఎంతో గర్వకారణమని పలువురు గ్రామస్తులు అంటున్నారు. ఇందులో సివిల్ కానిస్టేబుల్ గా ఎంపికైన కోసిగి నాడిగేని గెని కాలనికి చెందిన దుర్గిగేనిశ్రీరాములు విడుదలైన పోలీస్ కానిస్టేబుల్ పరీక్షా ఫలితాల్లో159 మార్కులు సాధించి జిల్లా టాపర్ గా నిలవడం మరింత అభినందనీయమని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు..సివిల్ పోలీస్ కానిస్టేబుల్ గా కోసిగి కి చెందిన శ్రీరాములు, నాడిగేని హనుమంతరెడ్డి, సిద్ధప్ప పాళ్యం దుర్గానగర్ కు చెందిన రవిశంకర్, దుద్ది గ్రామానికి చెందిన కొరవ శేకర్ లుగా ఎంపిక కావడం జరిగింది.అలాగే కోసిగి మండలం నుండి ఏపీఎస్పీ పోలీస్ కానిస్టేబుల్స్ గా కోసిగి గ్రామానికి చెందిన చింతలగేని రాజశేఖర్, బౌనాసి సత్యరాజ్, కోల్మ్ న్ పేట గ్రామానికి చెందిన బందారి చిన్న తాయన్న, సజ్జల గుడ్డం గ్రామానికి చెందిన మహాలింగ, అగస నూర్ కు చెందిన బారికి శ్రీధర్, వందగల్లు కు చెందిన అరగోల రాజశేకర్, జంపాపురం గ్రామానికి చెందిన ఉమాశంకర్, ఉస్మాన్ ఘని, దుద్ది గ్రామానికి చెందిన గురుస్వామిలు ఎంపిక కావడం జరిగింది.వీరిని పలువురు విద్యావేత్తలు గ్రామస్తులు అభినందించారు.

## అగ్ని ప్రమాద బాధితులకు వేగేశన ఫౌండేషన్ ఆర్థిక సహాయం





**బాపట్ల - నవభూమి :** పిట్టలవానిపాలెం మండలం పిట్టువారిపాలెం గ్రామంలో బాలా కోటిరెడ్డి ,ఏట్ర శివనాగిరెడ్డి ఇల్లు అగ్ని ప్రమాదానికి గురికాగా వారిని పరామర్శించి వేగేశన ఫౌండేషన్ తరపున వారికి ఆర్థిక సహాయం అందజేసిన బాపట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు . ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అఫ్జల్ , శివాజీ రెడ్డి, పిట్టలు సాయి బాబు రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర సైనిక్ వెల్ఫేర్ అధికారితో తాండ్ర బృందం



**బాపట్ల - నవభూమి :** మాజీ సైనికుల సంక్షేమ విషయాల పై రాష్ట్ర సైనిక్ వెల్ఫేర్ అధికారిని కలిసిన రాష్ట్ర మాజీ సైనికుల కమిటీ అధ్యక్షులు తాండ్ర బృందం.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో మాజీ సైనికుల, మాజీ సైనికుల కుటుంబ సభ్యులకు సంబంధించిన పలు సంక్షేమ విషయాల పై రాష్ట్ర సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్ బ్రిగేడియర్ వి వెంకట రెడ్డి కి రెప్రజెంటేషన్ ఇస్తున్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు, రాష్ట్ర కమిటి ప్రధాన కార్యదర్శి డాక్టర్ సూరెడ్డి శివకుమార్, రాష్ట కమిటీ టెక్నికల్ ఇంచార్జి అడపా శంకర్, రాష్ట్ర కమిటీ గౌరవ సలహాదారులు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైనికులు మొహియుద్దీన్ పాల్గొన్నారు.

## పిట్టలవానిపాలెం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు



**బాపట్ల - నవభూమి :** బాపట్ల నియోజకవర్గంలోని పిట్టలవానిపాలెం మండలం పిట్టువారిపాలెం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు నూతన పెన్షన్ లను ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అఫ్జల్, జనసేన పార్టీ నాయకులు విన్నకోట సురేష్, పిట్టు సాయి బాబు రెడ్డి,పిట్టు శివాజీ రెడ్డి,తెలుగుదేశం,జనసేన,బిజెపి నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీలో వేగేశన

**బాపట్ల - నవభూమి :** బాపట్ల మండలం కొండబొట్లవారిపాలెం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు నూతన పెన్షన్ లు పంపిణీ చేసిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు . ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు,బాపట్ల తాసిల్దార్ సలీమా ఎంపిడీఓ బాబురావు , జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ,బాపట్ల మండల పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు,గ్రామ పార్టీ అధ్యక్షుడు వీర కొండలు,జనసేన పార్టీ నాయకులు విన్నకోట సురేష్ , తెలుగుదేశం పార్టీ నాయకులు పల్లం సరోజిని, పల్లం జీవన్, కూచిపూడి ఝాన్సీ రాణి, కూచిపూడి కోటేశ్వరరావు, ఆనంద్, ఉమ్మారెడ్డి వెంకటేష్, తెలుగుదేశం,జనసేన,బిజెపి నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.





### సైబర్ నేరగాళ్ల ముఠాను

# అరెస్టు చేసిన బాపట్ల జిల్లా పోలీసులు



**బాపట్ల - నవభూమి :** దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాల్లో సైబర్ నేరాలు పాల్పడుతున్న కేసులను బాపట్ల జిల్లా పోలీసులు చేధించారు. బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ తుషార్‌డూడి శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడిరచారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ పర్యాటక ప్రాంతాలు, దేవస్థానాల పేర్లతో వైబ్‌సైట్‌లను సృష్టించి ప్రజలను, భక్తులను పర్యాటకులను మోసం చేస్తున్నారంటూ పిర్యాదు వచ్చాయన్నారు. ప్రధానంగా బాపట్ల జిల్లా పరిధిలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన సూర్యలంకలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ నిర్వహిస్తున్న హరిత రిసార్ట్‌కు సంబంధించిన అధికారిక వెబ్‌సైట్‌ను పోలిన విధంగా నకిలీ వెబ్‌సైట్‌ను రూపొందించి, పర్యాటకులను మోసం చేశారని పిర్యాదు అందిందన్నారు. అదేవిధంగా తిరుమల తిరుపతి దేవస్థానం, శ్రీశైలం దేవస్థానం,మహారాష్ట్రలోని త్రయంబకేశ్వర్ దేవస్థానం పేర్లతో నకిలీ వెబ్‌సైట్ల ద్వారా భక్తులను మోసం చేసినట్లు గుర్తించామన్నారు. ఈ తరహా సైబర్ మోసాలన్నీ ఒకే ముఠాగా చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రత్యేక పోలీసు బృందాన్ని నియమించి విచారణ ప్రారంభించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో రాజస్థాన్ రాష్ట్రంలోని దిగ్ జిల్లాలోని సహసన్ ప్రాంతానికి చెందిన పరంజీత్, బిట్టూలను ఈ సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని గుర్తించి జూల్కె 23 న అదే ప్రాంతంలో నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. పరంజీత్ నుంచి ఫోన్ రెండు సిమ్ కార్డులు స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరి దగ్గర నుంచి రూ.50 లక్షల సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం కోర్టులో నిందితులను హాజరు పరచగా ట్రాన్సిట్ రిమాండ్ ద్వారా గుంటూరు జిల్లా జైలుకు తరలించారన్నారు. నిందితులను పోలీస్ కస్టడీలోకి తీసుకుని రెండు రోజులు పాటు విచారణ చేసేందుకు పోలీసులు న్యాయస్థానం నుంచి అనుమతి తీసుకుని విచారణ ప్రారంభించారు. సంచలనంగా మారిన అంతర్రాష్ట్ర సైబర్ కేసును చేధించిన బాపట్ల సైబర్ కోర్ టీం, బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బందని ఎస్పీ తుషార్‌డూడి అభినందించారు.– పరంజీత్, బిట్టూలపై 18 రాష్ట్రాల్లో 127 పిర్యాదులు అందినట్లు ఎస్పీ వివరించారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లో 59, మహారాష్ట్రలో 14, ఉత్తరప్రదేశ్‌లో 12, రాజస్థాన్‌లో 9, కర్ణాటకలో 8, ఢల్లీలో 5, పంజాబ్‌లో 4, గుజరాత్,ఒడిషాలో 3, హర్యానా,జార?ండ్ రాష్ట్రాల్లో 2, బీమార్, చండీగడ్, చత్తీస్‌గడ్, తమిళనాడు, ఉత్తరాఖండ్, పశ్చిమబెంగాల్‌లో ఒక్కొక్కటి చొప్పును పిర్యాదులు వచ్చినట్లు తెలిపారు.అనంతరం ఎస్పీ ప్రజలకు సందేశాన్ని ఇస్తూ మాట్లాడుతూ సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని నకిలీ వెబ్‌సైట్లు, అనుమానాస్పద లింకులు క్లిక్ చేయవద్దని తెలిపారు. ఆన్‌లైన్‌లో పర్యాటకప్రాంతాలు, ఆధ్యాత్మిక ప్రాంతాలు, హెూటళ్లు బుక్‌చేసుకునేముందు పూర్తిస్థాయిలో పరిశీలన చేసుకోవాలని సూచించారు. సైబర్ మోసాలపై అవగాహన కల్పించే కార్యక్రమాలు పోలీస్ శాఖ ద్వారా నిర్వహించబడుతున్నాయి. సైబర్ మోసాలకు గురైతే టోల్ ఫ్రీ నెంబర్ 1930 లేదా %ఎఎవతీఎతీఅఎవ.నశీజ.అఅ% లో ఫిర్యాదు చేయవచ్చునని ఎస్పీ తెలిపారు.

### అసంఘటిత కార్మికుల

# హక్కుల కోసం కేకేసి ఉద్యమం

◆ ఒంగోలులో ఘనంగా నిర్వహించిన స్థాపన దినోత్సవం




**ఒంగోలు, ఆగస్టు 1 (నవభూమి):** ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అసంఘటిత కార్మికుల మరియు ఉద్యోగుల కాంగ్రెస్ (కే.కే.సి.) స్థాపన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం కే.కే.సి చైర్మన్ కైపు వెంకటకృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. వేడుకలను ప్రారంభిస్తూ ఆయన కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువ కాంగ్రెస్ కార్యదర్శి మరియు యర్రగొండపాలెం నియోజకవర్గ కోఆర్డినేటర్ పాలపర్తి విజేష్ రాజ్, కే.కే.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ. సుధీర్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు గొరంట్ల కోటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరిగినేని నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కైపు వెంకటకృష్ణా రెడ్డి "కే.కే.సి అనేది భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ స్థాపించిన ప్రత్యేక విభాగం. దేశవ్యాప్తంగా కోట్లాది మంది కూలీలు, ఆటో డ్రైవర్లు, డైలీ వేజ్ వర్కర్లు, హెూటల్ మరియు నిర్మాణ కార్మికుల కోసం ఈ విభాగం నిరంతరం పోరాటం చేస్తోంది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో కనీసం 50 మంది కార్యకర్తలతో కే.కే.సి. కార్యకలాపాలను గ్రామస్థాయికి తీసుకెళ్లేందుకు తాము కృషి చేస్తున్నాము," అని పేర్కొన్నారు. అలాగే యువత ఈ ఉద్యమానికి బలంగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పాలపర్తి విజేష్ రాజ్ మాట్లాడుతూ "కే.కే.సి ఉద్యమం డా. బి.ఆర్. అంబేద్కర్ గారి న్యాయబద్ధ సిద్ధాంతాలు, ఇందిరా గాంధీ, రాహుల్ గాంధీ గారి దూరదృష్టితో పాటు వైఎస్ షర్మిల గారి ప్రేరణతో ముందుకు సాగుతోంది. కార్మికుల జీవితాల్లో గౌరవం, గుర్తింపు, భద్రత కల్పించడమే మా లక్ష్యం" అని తెలిపారు.ఈ సందర్భంగా నేతలు మీడియా మిత్రుల సహకారం ఉద్యమ విజయానికి ఎంతో కీలకమని అభిప్రాయపడ్డారు.

# అంతర్ జిల్లాల బైకు దొంగల అరెస్ట్





**బాపట్ల - నవభూమి :** అంతర్ జిల్లాల ద్విచక్రవాహనాలు చోరీకి పాల్పడుతున్న దొంగలను బాపట్ల జిల్లా సీసీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారు. కేసుకు సంబందించిన వివరాలను సీసీఎస్ డిఎస్పీ జగదీష్ నాయక్ వెదుళ్ళపల్లిలోని సీసీఎస్ పోలీస్ సెషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరించారు. బాపట్ల జిల్లా చీరాల సబ్ డివిజన్ పరిధిలోని చీరాల రూరల్ పోలీసు స్టేషన్, ప్రకాశం జిల్లాలోని కొత్త పట్నం పోలీస్ స్టేషన్ ల పరిధిలలో ద్విచక్ర వాహన దొంగతనానికి పాల్పడిన ముద్దాయిని జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఆదేశాలతో శుక్రవారం చీరాల రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలోని తోటవారిపాలెం బ్కెపాస్ రోడ్ జంక్షన్ వద్ద బాపట్ల జిల్లా సీసీఎస్ పోలీస్ అధికారులు, చీరాల రూరల్ ఎస్.ఐలు సంయుక్తంగా ముద్దాయిని అరెస్టు చేసినట్లు తెలిపారు.ఒంగోలు ఇందిరా నగర్‌కు చెందిన వియ్యారి మణికంఠ ఈపూరుపాలెం గ్రామంలో నివాసం ఉంటూ చెడు వ్యసనాలకి అలవాటు పడి, పనిచేయగా వచ్చే డబ్బు సరిపోక దొంగతనాలు చేయటం ప్రారంభించాడు. ఈపూరుపాలెం ఓల్డ్ గుంటూరు పోలీస్ స్టేషన్ పరిది లో 2024లో బ్కెక్ దొంగతనాలు చేసి చీరాల రూరల్ పోలీసులకి దొరికాడు. అప్పుడు ఇతను మైనర్ కావటం వలన ఇతన్ని విజయవాడలో జువెన్కెల్ హెూమ్ కి పంపించారు. అక్కడే సుమారు 6 నెలలు ఉండి తర్వాత బెయిల్ మీద వచ్చి మరలా ఇతను బాపట్ల జిల్లా చీరాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రకాశం జిల్లా కొత్తపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో సుమారు ఏడు బ్కెకులు దొంగతనం చేశాడు. బ్కెక్ యజమాని ఇంటి ముందు బండి పెట్టి ఇంటిలోకి వెళ్ళిన వెంటనే మోటర్ సైకిల్ కే తాళం ఉంచి ఉన్న వాటిని ఇతను గమనించి ఆ ద్విచక్ర వాహనాలను దొంగిలిస్తూ ఉంటాడని తెలిపారు. కేసులో ప్రతిభ కనపరచని సీసీఎస్ డీఎస్పీ జగదీస్ నాయక్, సీఐలు ప్రేమయ్య, శేషగిరిరావు, ఎస్సైలు చంద్రశేఖర్‌రావు, రాంబాబు, రవిప్రకాష్, కానిస్టేబుల్‌లు కోటేశ్వరరావు, దాసు, చిరంజీవి, సురేష్, రామరాజులను ఎస్పీ తషార్‌దూడి అభినందించారు.

### లింగ నిష్పత్తిలో అసమానతలను తొలగించి..

# సమాజంలో ఆడపిల్లల శాతాన్ని పెంచాలి

**అనంత పురం ఆగస్టు 01: నవభూమి :** లింగ నిష్పత్తిలో అసమానతలను తొలగించి.. సమాజంలో ఆడపిల్లల శాతాన్ని పెంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ అధ్యక్షత న పిసిపీఎన్డిటీ (గర్భస్థ శిశు నిర్ధారణ పరీక్షల నిర్మూలన) పై..జిల్లా స్థాయి మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ మాట్లాడుతూ... బాలల లింగ నిష్పతిని గమనిస్తే.. బాలురతో పోలిస్తే బాలికల శాతం చాలా తక్కువగా ఉందన్నారు. ఈ అసమానతను తొలగించి.. సమాజంలో ఆడపిల్లల శాతాన్ని పెంచాలన్నారు.స్కానింగ్ సెంటర్లలోను, ఆస్పత్రుల్లోనూ లింగ నిర్ధారణ, బ్రూన హత్యలు చేయడం.. ఆడ పిల్ల వద్దంటూ.. కుటుంబంలో ఎవరైనా వేధింపులకు గురి చేస్తుంటే పూర్తి ఆధారాలతో తెలియచేయాలన్నారు.లింగ నిర్ధారణకు పాల్పడే స్కానింగ్ సెంటర్లు, వైద్యులపై చట్టపరమైన క్రిమినల్ కేసులు నమోదు చేసి.. కఠిన శిక్షను అమలు చేయాలన్నారు. అలాగే ఆస్పత్రుల్లోనూ లింగ నిర్ధారణ, బ్రూన హత్యలకు సహకరించిన వారికి కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఎక్కడైనా, ఎవరైనా.. అధికారులు, ఎన్జీవోలు, ప్రజలు అందరినీ భాగస్వామ్యం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. లింగనిర్ధారణ పరీక్షలు, బ్రూణహత్యాలు, గర్భస్రావాలు జరగకుండా ఆపాలని, అందుకోసం ప్రజల్లో విస్తృత ప్రచారం, అవగాహన కల్పించాలన్నారు. ఇందులో భాగంగా.. అంగన్వాడీ వర్కర్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, మహిళా సంరక్షణ కార్యదర్శిలకు ప్రధాన భాగస్వామ్యం కల్పించాలన్నారు.స్కాన్ సెంటర్లు, నర్సింగ్ హెూములు, ప్రైవేట్ ఆసుపత్రులపై నిరంతర తనిఖీలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అలాగే, పిసిపీఎన్డిటీ చట్టం ప్రకారం ప్రతి స్కాన్ సెంటర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా ఉండాలని, ప్రతి స్కానింగ్‌కు సంబంధించి పూర్తి డాక్యుమెంటేషన్ ఉండాలని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ఓ డా. ఎస్. ఫిరోజా బేగం, మహిళ డిఎస్పీ ఆదినారాయణ, ఐ సి డి ఎస్ పిడి, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓలు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఎం.వి రాజుపాలెం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీలు ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు



**బాపట్ల - నవభూమి :** బాపట్ల కర్లపాలెం మండలం ఎం.వి రాజుపాలెం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు నూతన పెన్షన్ లు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ గ్లోరియా, కర్లపాలెం మండల పార్టీ అధ్యక్షుడు ఏపూరి భూపతిరావు,జనసేన పార్టీ నాయకులు విన్నకోట సురేష్,వసంత రెడ్డి , వేణుగోపాల్ రెడ్డి , చంద్రశేఖర్ రెడ్డి, జనసేన పార్టీ మండలం అధ్యక్షుడు శ్రీకృష్ణ , తెలుగుదేశం,జనసేన,బిజెపి నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల టీచర్స్ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీలో వేగేశన



**బాపట్ల - నవభూమి :** బాపట్ల పట్టణంలోని టీచర్స్ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు నూతన పెన్షన్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, బాపట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, జనసేన పార్టీ నాయకులు విన్నకోట సురేష్ , మందపాటి ఆంధ్రయ, యలమంద, కూచిపూడి శ్యాంసుందర్, దార అశోక్, ప్రసాద్, కనమల నాగరాజు, తెలుగుదేశం,జనసేన,బిజెపి నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

## పేదవారి ఆకలి తీరుస్తున్న ఐఎఫ్‌సి ఫౌండేషన్

### కందుకూరులో వృద్ధులకు ఆహార ప్యాకెట్లు పంపిణీ



**కందుకూరు, ఆగస్టు 1 (నవభూమి):** "ఆకలికి అందరూ బంధువులే" అనే మానవతా నినాదంతో ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ కందుకూరు శాఖ ఎంతో సేవాతత్పరంగా పేదల ఆకలి తీర్చడంలో ముందుంటోంది. కుల, మత భేదాలు లేకుండా, ప్రతి ఒక్కరిని ఓటమినీ కాకుండా ఓడిచెప్పే దృక్పథంతో ఈ ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా, ఈ రోజు వృద్ధులను గుర్తించి వారికి ఆహార ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం సయ్యద్ హమీద్ దాత సహాయంతో నిర్వహించబడింది. ఫౌండేషన్ సెక్రెటరీ షంషేర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ సామాజిక బాధ్యతగా పేదవారికి సహాయం చేయాలి. అప్పుడే సమాజంలో సానుకూల మార్పు తీసుకురావచ్చు" అని తెలిపారు.ఈ సేవా కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రెసిడెంట్ సాజిద్, ట్రెజరర్ హాఫీజ్, ఇంచార్జ్ అయూబ్ ఖాన్ పఠాన్, షూద్దీన్ తదితరులు పాల్గొన్నారు. పలువురు లబ్ధిదారులు ఫౌండేషన్‌కు ధన్యవాదాలు తెలియజేశారు.

## కోసిగిలో కోటి రూపాయలతో సీసీ మెయిన్ రోడ్డు, డ్రైనేజీ పనులు

### ఎంపిడిఓ ఈ శ్వరయ్య స్వామి వెల్లడి



**కోసిగి.ఆగష్టు1 (నవభూమి):** మండల కేంద్రమైన కోసిగిలోని ప్రధాన రోడ్డు కు సంబంధించి సీసీ రోడ్డునిర్మాణానికి, రోడ్డుకు ఇరువైపుల డ్రైనేజి నిర్మాణం కు ఉపాధిహామీ నిధుల నుండి కోటి రూపాయలు మంజూరు అయినట్లు ఎంపిడిఓ ఈ శ్వరయ్య స్వామి శు క్రవారంనాడు తెలిపారు.కోసిగిలో ఎల్లమ్మ గుడి దగ్గర నుండి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వరకు , సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం దగ్గర నుండి పార్క్ లోని నాల్గవ సచివాలయం వరకు, , అలాగే నాల్గవ సచివాలయం నుండి స్టేట్ బ్యాంక్ వరకు, అలాగే స్టేట్ బ్యాంక్ దగ్గరనుండి ప్రభుత్వ జూనియర్ కాలేజి కి వెళ్లే రోడ్డు వరకు, కాలేజి రోడ్డు దగ్గర నుండి ఎమ్మిగనూరు కు వెళ్లే పల్లెపాడు రోడ్డు క్రాస్ వరకు నిర్మాణం పనులకు గాను నిధులు మంజూరు అయినట్లు ఆయన తెలిపారు.మొత్తం కోసిగిలో ప్రధాన రోడ్డుకు సంబంధించి 5 బిట్లు సీసీ రోడ్డు, అలాగే రోడ్డుకు ఇరువైపుల డ్రైనేజీ నిర్మాణం కు నిధులు మంజూరు అయినట్లు తెలిపారు.అలాగే కోసిగి రైల్వే గేటు అవతల సజ్జల గుడ్డం క్రాస్ రోడ్డునుండి మోడల్ స్కూల్ క్రాస్ రోడ్డు వరకు సీసీ రోడ్డు నిర్మాణం కు మరో 35 లక్షల రూపాయలు మంజూరు అయినట్లు ఎంపిడిఓ తెలిపారు.త్వరలోనే ప్రభుత్వం టెండర్లు పిలిచి పనులు మొదలు పెట్టనున్నట్లు ఎంపిడిఓఈ శ్వరయ్య తెలిపారు.